వెబ్‌సైట్‌లో బోధనేతర ఉద్యోగుల సీనియారిటీ జాబితా

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగుల సీనియారిటీ జాబితాను డీఈవో బ్లాక్ వెబ్‌సైట్‌లో నమోదు చేసినట్లు విద్యాశాఖాధికారి అయాబ్‌హుస్సేన్ తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే సోమవారం మధ్యాహ్నంలోపు అనంతపురం డీఈవో కార్యాలయంలో వినతులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

టెట్‌కు 1737 మంది హాజరు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షలకు 1,737 మంది హాజరయ్యారు. శనివారం 5 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. 1870 మందికి గానూ 133 మంది గైర్హాజరయ్యారు. డీఈవో అయాబ్ హుస్సేన్ తాడిపత్రిలోని సీవీ రామన్ ఇంజినీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

గుత్తి దాహార్తికి చరమగీతం

తాగునీటి పథకం పనుల్లో కదలిక

గుత్తి, పామిడి, న్యూస్‌టుడే: గుత్తి ప్రజలు 15 ఏళ్లుగా తాగునీటికి తిప్పలు పడుతున్నారు. ఐదేళ్ల క్రితం వారి దాహార్తికి శాశ్వత పరిష్కారం చూపాలని రూ.173 కోట్లతో గార్లదిన్నెలోని ఎంపీఆర్ డ్యామ్ నుంచి గుత్తికి పైపులైన్లు వేసేందుకు తాగునీటి పథకం మంజూరైంది. అనంతరం వైకాపా అధికారంలోకి రావడంతో పనులు అటకెక్కాయి. ఐదేళ్లలో కేవలం 3 కిలోమీటర్లే పైపులైన్ వేశారు. గుత్తి, పామిడిలో నాలుగు ఉపరితల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టి వదిలేశారు. గుత్తి శివారులో సంపు నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. ఇప్పుడు నిర్మాణ వ్యయం పెరిగింది. దీనిపై ఈనాడులో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే జయరాం సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. స్పందించిన ప్రభుత్వం ఏఐఐబీతో రూ.250 కోట్లు రుణం తీసుకోవడంతో పనుల్లో కదలిక వచ్చింది. గార్లదిన్నె ఎంపీఆర్ డ్యామ్‌లో తుంగభద్ర జలాలు నింపి.. గుత్తికి 52 కిలోమీటర్లు పైపులైన్ ద్వారా నీరు సరఫరా చేస్తారు. 2029 నాటికి పథకం పూర్తికానుంది.



పామిడి-వజ్రకరూరు రోడ్డు వెంబడి వేసిన పైపులైన్

30 ఏళ్ల వరకు సమస్య తలెత్తకుండా..

గుత్తి పురపాలికలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. 2011లో పురపాలికగా ఆవిర్భవించిన తర్వాత నాటినుంచి గుత్తి, చెర్లోపల్లి, సూరసింగనపల్లి, గుత్తి ఆర్.ఎస్ ప్రజలకు 20 రోజులకోసారి నీటి సరఫరా సాగుతోంది. ప్రస్తుతం పురపాలిక జనాభా 55 వేలుండగా, 6,500 ప్రైవేట్ కుళాయిలు ఉన్నాయి. అప్పటివరకు పామిడి పెన్నాలో బోర్లు వేసి వైటీచెరువు, శ్రీసత్యసాయి పథకాల నుంచి నీరు అందజేస్తుండగా సరిపోవడం లేదు. ఈ నీటి పథకం పూర్తయితే 30 ఏళ్లపాటు పెరిగే జనాభాకు తగ్గట్టుగా నీరు ఇవ్వొచ్చు. పురపాలికలోని ప్రతి ఇంటికి కుళాయిలు వస్తాయి.

జిల్లా పీఈటీల సంఘానికి నూతన కార్యవర్గం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా పీఈటీల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ భవన్‌లో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు జోసెఫ్, అసోసియేషన్ సమక్షంలో ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. పూర్వ అధ్యక్షుడు ఆర్‌సీ అమ్మలప్ప, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, శివశేషులు పాల్గొన్నారు. జిల్లా పీఈటీల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎల్.నాగరాజు, ఉపాధ్యక్షురాలిగా సమీరా, కార్యదర్శిగా ఈ.సిరాజుద్దీన్, కోశాధికారిగా జగదీశ్వరయ్య, సంయుక్త కార్యదర్శిగా జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో పీఈటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎన్నికైన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.



నూతన కార్యవర్గ సభ్యులు

ఆషాఢంలో సంబంధాల అన్వేషణ.. శ్రావణంలో కళ్యాణం!

వీరశైవ లింగాయత్/ జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు వీరశైవ లింగాయత్ / జంగమ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', వీరశైవ లింగాయత్/ జంగమ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఆగస్టు 9న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099 & 91547 72006
ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

● వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

Note: ఈ ఆషాఢంలో ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల ●ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసేందుకునే అవకాశం) ● అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శిగా శ్రీధర్ ఏకగ్రీవ ఎన్నిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం నూతన కార్యదర్శిగా శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం అనంత క్రీడాగ్రామంలోని ఆడిటోరియంలో అత్యవసర సమావేశంలో మండల క్రికెట్ సంఘాల సభ్యులు, జిల్లా క్రికెట్ సంఘం సభ్యుల ఏకాభిప్రాయంతో ఆయన్ను ఎన్నుకున్నారు. గతేడాది నవంబరులో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎ.యుగంధర్ రెడ్డి మార్పు అనివార్యం కావడంతో కొత్త కార్యదర్శిని ఎన్నుకున్నారు. జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి సర్దార్, మాజీ కార్యదర్శి భీమలింగారెడ్డి, మహిళా క్రికెట్ సెలెక్టర్ అనితకుమారి, లతాదేవి, ధనలక్ష్మి, వివిధ మండలాల క్రికెట్ సంఘం సభ్యులు టీవీ చంద్రమోహన్‌రెడ్డి, బాలాజీ, విజయ్ తదితరులు ఈ ఎన్నికలో పాల్గొని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కార్యదర్శిగా పనిచేసిన యుగంధర్‌రెడ్డికి వీడ్కోలు పలకగా...కొత్త కార్యదర్శి శ్రీధర్‌ను పలువురు సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ జట్ల ఎంపికలో పారదర్శకత తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతానని ఆయన చెప్పారు. నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తే ఆటగాళ్లపై చర్యలు తప్పవన్నారు. సీనియర్ జట్టులో ప్రస్తుతం గ్రూపులు నడుస్తున్నారని ఇలాగే వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.



నూతన కార్యదర్శిని సత్కరిస్తున్న క్రికెట్ సంఘం సభ్యులు

కీర్తన గోల్డ్‌లోన్ గోల్‌మాల్‌పై విచారణ

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: చెన్నేకొత్తపల్లి కేంద్రంగా పనిచేస్తున్న కీర్తన గోల్డ్‌లోన్ గోల్‌మాల్ వ్యవహారంపై పోలీసులు, వారి యాజమాన్యం సమక్షంలో బాధితులు, నిందితులను విచారించారు. రామగిరి సర్కిల్ సీఐ మహ్మద్ అలీ, ఎస్సై సత్యనారాయణ అక్రమాలకు పాల్పడిన సిబ్బంది, బాధితులను శనివారం చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారించారు. కీర్తన గోల్డ్‌లోన్ సంస్థలో చోటు చేసుకున్న అవకతవకలపై ఇదివరకే కేసు నమోదు చేశామని, ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశానుసారం బాధితులకు న్యాయం చేయాలని యాజమాన్య ప్రతినిధులకు సూచించారు. ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ వద్ద 233 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయని, సంస్థలో ఆభరణాలు తనఖా పెట్టిన రసీదులు తీసుకువస్తే పరిశీలించి వాటిని బాధితులకు అందజేస్తామన్నారు. సంస్థలో పనిచేసే అనుదీప్‌కు ఆభరణాలు అందించి నగదు పొందామని, దానికి సంబంధించి రసీదు ఇవ్వమని అడిగితే ప్రింటర్ పని చేయలేదంటూ.. నేనంటే నమ్మకం లేదా అని బుకాయించాడని పలువురు బాధితులు ఆరోపించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చిన తరువాత ఆభరణాలు వేరే వాళ్ల పేర్ల మీద అనుదీప్ పెట్టాడని తెలుసుకుని నిర్ఘాంతపోయామన్నారు. అప్పటినుంచి సంస్థ కార్యాలయం, పోలీసుల చుట్టూ తిరుగుతున్నామని వాపోయారు. తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, న్యాయం చేయాలని పోలీసులు, యాజమాన్యానికి విన్నవించారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందవద్దని విచారించి న్యాయం చేస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు. 19 మంది బాధితుల వివరాలను పోలీసుల సమోదు చేసుకుని విచారించి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.



యాజమాన్యం సమక్షంలో బాధితులతో మాట్లాడుతున్న రామగిరి సర్కిల్ సీఐ మహ్మద్ అలీ

దిగుబడులున్నా.. ధర ఏదీ?

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో టమాటా కోతలు ఊపందుకున్నాయి. అనంతపురం గ్రామీణం కక్కలపల్లి మార్కెట్‌కు సరకు భారీగా వస్తోంది. ధరలు మాత్రం పెరగడంలేదు. గత రెండు, మూడు నెలల నుంచి ధరలు ఒకే రకంగా ఉన్నాయి. కనీసం 15 కిలోల బుట్ట ధర రూ.200 పలికినా గిట్టుబాటు అవుతుందని రైతన్నలు చెబుతున్నారు. అంతకు లోపే ధరలు పలుకుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ధరలేక తోటల్లోనే పశువులకు, జీవాలకు వదిలేయడం, రహదారుల పక్కన పడేస్తున్నారు. శనివారం మార్కెట్‌కు 4,890 టన్నుల టమాటా వచ్చింది. అయితే ధరలు దారుణంగా పడిపోయాయి. ధరలు పరిశీలిస్తే.. కిలో గరిష్ఠం రూ.12, మధ్యస్థం రూ.8, కనిష్ఠం రూ.6 చొప్పున ధరలు పలికాయి. 15 కిలోల బుట్ట ధరలు పరిశీలిస్తే.. గరిష్ఠం రూ.180, మధ్యస్థం రూ.120, కనిష్ఠం రూ.90 చొప్పున ధరలు పలికాయని మార్కెట్ ఇన్‌ఛార్జి మల్లిక తెలియజేశారు.



మార్కెట్‌కు భారీగా వచ్చిన టమాటా బుట్టలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, తిరుపతి, ఫోన్: 83285 65422

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)

[illegible]

సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి డిమాండ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఆ పార్టీ చేపట్టిన పోరుబాట జీపుజాత శనివారం సాయంత్రం ఉరవకొండకు చేరుకుంది. అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నాలో వారు మాట్లాడారు. హంద్రీనీవా కాలువను విస్తరించి 40వేల క్యూసెక్కుల కృష్ణా జలాలను జిల్లాకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దీంతో దాదాపు 1.6లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే హంద్రీనీవా ఉప కాలువల నిర్మాణాలను పూర్తి చేసి, వాటి పరిధిలోని ఆయకట్టుకు నీరివ్వాలని కోరారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికీకరణను పూర్తి చేసి, చివరి ఆయకట్టుకు నీరివ్వాలి, మెగా బిందు సేద్య పథకం నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేశవరెడ్డి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుల్తాన్, నాయకులు మల్లికార్జున, నాగేంద్ర, సుల్తాన్, సూరి, హసేన్‌బాషా, రామాంజనేయులు, గన్నే మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

డ్రాతో గట్టెక్కిన కడప జట్టు

నెల్లూరుకే మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నెల్లూరు, కడప జట్ల మధ్య జరిగిన సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ మూడు రోజుల పోటీ డ్రాగా ముగిసింది. నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 48 పరుగుల ఆధిక్యత సాధించింది. అనంత క్రికెట్ మైదానంలో శనివారం ఉదయం 309/7 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన నెల్లూరు జట్టు 80.4 ఓవర్లలో 417 పరుగులకు ఆలౌటైంది. తర్వాత రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన కడప జట్టు ఎస్.భువనకుమార్‌రెడ్డి (160) బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించడంతో 9 వికెట్లకు 328 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు ఆటముగిసే సమయానికి ఏడు ఓవర్లలో 2 వికెట్లకు 48 పరుగులు చేసింది. కడప బౌలర్ చెన్నారెడ్డి రెండు వికెట్లు కూల్చాడు. నెల్లూరు బౌలర్ 4 వికెట్లు పడగొట్టి కడప బ్యాటర్ల దూకుడుకు కళ్లెం వేశాడు. ఈ పోటీలకు ఆదివారం విరామం. సోమవారం నుంచి నాలుగో రౌండ్ పోటీలు ప్రారంభమవుతాయి.



భువనకుమార్ రెడ్డి (160) అశోక్ (4 వికెట్లు)

మానవత్వంతో సేవలందిద్దాం

- డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు మానవత్వంతో సేవలందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్యులు, సిబ్బందికి సూచించారు. పలు యూపీహెచ్‌సీలను తనిఖీ చేసిన ఆయన శనివారం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్‌ఎస్ సర్వేలో.. పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సేవలందించడంలో జిల్లా చివరి అయిదు స్థానాల్లో నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. రోగులు, వారి సహాయకులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, అవసరమైన మందులు అందుబాటులో లేకపోతే ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తే పంపేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, ... ఫోన్: 0866-2546922 ... 99891 79786

Appendix – IV –A [See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఎస్‌బీఐ వెబ్ సైట్: www.sbi.co.in/ ... .com/eauction-psb/x-login ... stance.com

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాఫ్ట్‌వేర్ రంగంలో ఏఐ కీలకపాత్ర

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగం కృత్రిమ మేధ (ఏఐ)తో ముడిపడి నడుస్తుందని, దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఎక్సెల్ సంస్థ సీనియర్ ఇంజినీర్ అభినయ్ తెలిపారు. బుక్కరాయసముద్రంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో శనివారం 'ఏఐ-రెడీ కెరీర్స్' అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఇప్పటికే సాఫ్ట్‌వేర్ రంగంలో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ విభాగాలు కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. పోటీ యుగంలో విద్యార్థులు ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందాలంటే ఏఐ విభాగంపై పూర్తి పట్టు సాధించడంతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. నిరంతర సాధన, అధ్యయనంపై దృష్టి సారించాలన్నారు. సదస్సులో డీన్ శీలారెడ్డి, ఆచార్యులు వెంకటేశ్వర్లు, కృష్ణప్రియ, రాజు, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన విద్యార్థులతో ఆచార్యులు

జేఎన్‌టీయూ-జర్మనీ బీటెక్ కోర్సు ప్రవేశాలు

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ, జర్మన్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న బీటెక్ కోర్సుల ప్రవేశాలకు ఈ నెల 10 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. వివరాలకు 7702768080, 7891488999 నంబర్లను సంప్రదించాలన్నారు.

శ్రీవారి సేవలో శ్రీసత్యసాయి కలెక్టర్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామిని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృత్యువాత

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు. బెళుగుప్పకు చెందిన వెంకటేశులు, రత్నమ్మ దంపతులు బతుకు దెరువు కోసం గుత్తి మండలంలోని తురకపల్లెకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారుడిని చదివించుకున్నారు. వారు పడుతున్న కష్టాలను చూసి కుమారుడు ఎంబీఏ పూర్తిచేసి, ఆరు సంవత్సరాలుగా చెన్నైలోని ద బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ కంపెనీలో ఉన్నత హోదాలో ఉద్యోగం చేస్తున్నారు. శుక్రవారం విధులు ముగించుకుని తోటి ఉద్యోగులతో కలిసి కంపెనీ కారులో ఇంటికి వెళుతుండగా లారీని ఢీకొట్టడంతో అశోక్(28) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు మహిళా ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడికి 9 నెలల కిందటే విజయవాడకు చెందిన గిరిజతో వివాహమైంది. ప్రస్తుతం ఆమె ఐదు నెలల గర్భిణి. మృతి విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.



అశోక్

బంధువులే.. బంగారాన్ని చోరీ చేశారు

అనంత నేరవార్తలు: భార్య బంధువులని చనువిస్తే ఏకంగా బంగారు నగలను చోరీ చేసిన ఘటన నగరంలోని కోవూరు నగర్‌లో చోటు చేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు అఫ్రిన్, మహబూబ్‌బాషాలు భార్యాభర్తలు. వీరు కోవూరునగర్‌లో నివాసం ఉంటున్నారు. కదిరి పట్టణానికి చెందిన అఫ్రిన్ సమీప బంధువులు నిఖత్‌అంజుమ్, మహమ్మద్ రహీల్‌లు తరచూ ఇంటికి వస్తుండేవారు. ఈ క్రమంలో ఇంట్లో భద్రపరిచిన బంగారు ఆభరణాలు, నగదుపై కన్నేశారు. వీరు ఇంటికి వచ్చిన ప్రతిసారి బాధితుల కళ్లుగప్పి నగలు, నగదు చోరీ చేసి తీసుకెళ్లేవారు. నగదు, ఆభరణాలు కనిపించకపోవడంతో భార్యాభర్తలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ మస్తాన్ ఆధ్వర్యంలో దర్యాప్తు బృందాలు విచారణ చేపట్టాయి. సాంకేతికత వినియోగించి బంధువులే దొంగలుగా పోలీసులు తేల్చారు. చోరీ చేసిన కొంత బంగారాన్ని రూ.5 లక్షలకు విక్రయించి నగదు తీసుకున్నారు. మిగిలిన ఆభరణాలను నగరంలో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు తులాల బంగారు నగలు, రూ.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా, రిమాండ్ విధించింది.

EENADU eClassifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
EDUCATION
REAL ESTATE
FLAT FOR SALE
HOUSE FOR SALE
LAND FOR SALE
PLOT FOR SALE
AGRICULTURE LANDS
TO LET
COMMERCIAL
JOBS
MARKETING/ SALES
FACULTY/ TEACHERS
గమనిక

[illegible]